క్లుప్తంగా

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 01 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 60,110 మంది స్వామివారిని దర్శించుకోగా 21,445 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.43 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా, దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం అవుతోంది.

బాలుడు అదృశ్యం


అదృశ్యమైన ముని నిరంజన్

తిరుపతి క్రైమ్: తిరుపతిలోని బాల మందిరం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అదృశ్యమైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వెస్ట్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రేణిగుంట బుగ్గవీధికి చెందిన కే.ముని నిరంజన్ (9) నాలుగో తరగతి చదువుతున్నాడు. అదే స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న సతీష్‌తో పాటు భాకరాపేటకు వెళ్లాడు. అయితే భాకరాపేట నుంచి ముని నిరంజన్‌ను బస్సు ఎక్కి పంపించినట్లు సతీష్ తెలిపాడు. అయితే బాలుడు తిరుపతికి రాలేదని, తల్లి స్వాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడి కేసులో ఒకరికి జైలు

తిరుపతి లీగల్: ఒకరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో తిరుచానూరు, మిట్టవీధికి చెందిన ఎం.రామకృష్ణకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.1000లు జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లెపోలు కోటేశ్వరరావు బుధవారం తీర్పు చెప్పారు. 2017 డిసెంబర్ 31న తేదీ తిరుపతికి చెందిన సి.రమేష్ తనజీపులో కొంత మందిని తిరుమలకు తీసుకెళ్లాడు. తిరుమలలో లేపాక్షి వద్ద ప్రయాణికులను దిగమని సూచించాడు. అయితే నిందితుడు రామకృష్ణ మరో మహిళ తమను రామ్ భగీచా వద్ద దించాలని కోరింది. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షల కారణంగా అక్కడికి వెళ్లలేనని వారికి తెలిపాడు. ఈ విషయంలో వారి మధ్య మాట మాట పెరిగింది. రామకృష్ణ ఐరన్ రాడ్‌తో రమేష్‌పై తీవ్రంగా దాడి చేశాడు. అతను రక్తగాయాలతో ఆస్పత్రిలో చేరాడు. బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు తిరుమల టూటౌన్ పోలీసులు రామకృష్ణపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం అతనిపై రుజువు కావడంతో న్యాయమూర్తి అతనికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

16న జాతీయ లోక్ అదాలత్


గురునాథ్, న్యాయమూర్తి

తిరుపతి లీగల్ : తిరుపతి కోర్టు ఆవరణలో శనివారం ఉదయం 10 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ గురునాథ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం కోసం 8 బెంచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. బెంచ్‌లకు తనతో పాటు తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి సునీత రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వాణిశ్రీ, జూనియర్ సివిల్ జడ్జిలు కోటేశ్వరరావు, గ్రంధి శ్రీనివాస్, సంధ్యారాణి, సరిత అధ్యక్షులుగా వ్యవహరిస్తారని వివరించారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం న్యాయవాదులు, పోలీస్ అధికారులు, వివిధ సంస్థల అధికారులు సహకరించాలని కోరారు.

సామాజిక సేవలను విస్తృతం చేయండి


నరసింహారెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న మురళి, రాజగోపాల్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేసి ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇండియన్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ రాష్ట్ర అధ్యక్షుడు కాణిపాకం మురళి పిలుపునిచ్చారు. సంస్థ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ హ్యూమన్ రైట్స్, యాంటి కరప్షన్ విభాగం జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఎస్.వినయరెడ్డి, తిరుపతి నగర అధ్యక్షుడిగా ఎన్.నరసింహారెడ్డిని ఎంపిక చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న మానవ హక్కుల గురించి ప్రజలకు వివరించి వారిలో చైతన్యం పెంపొందించే దిశగా అవగాహన సదస్సు చేపట్టాలన్నారు. నగర అధ్యక్షుడు ఎన్.నరసింహారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు ఎస్.వినయరెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగర కమిటీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నూతన కమిటీలను ఏర్పాటు చేసి ప్రజాచైతన్యం కోసం కృషి చేస్తామని తెలిపారు.

ఆర్థిక నగరంగా తిరుపతి అభివృద్ధి

- దేశంలోని నగరాలే ఆశ్చర్యపోయేలా తిరుపతి రూపాంతరం
- కులాలకు కాకుండా అభివృద్ధికి పట్టం కట్టండి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి విద్య, వైద్య నగరంగా మాత్రమే ఉందని, ఇకపై తిరుపతి ఆర్థిక నగరంగా కూడా విరాజిల్లబోతుందని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. పద్మావతి నగర్, మునిరెడ్డి నగర్ రెసిడెన్సీ అసోసియేషన్ నాయకులు, స్థానికులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పద్మావతి నగర్, మునిరెడ్డి నగర్ వాసులతో తనకు విడదీయలేని బంధం ఉందన్నారు. 'తిరుపతి ఎలా అభివృద్ధి చెందిందో మీరే చుస్తున్నారు.. ఇదంతా తిరుపతిపై నాకున్న ప్రేమ, మమకారంతోనే చేయగలిగా' అని భూమన అభినయ్‌రెడ్డి చెప్పారు. తిరుపతి నగరం ఊహించని విధంగా అభివృద్ధి చెందింది గనుకే పారిశ్రామికవేత్తల చూపు మన నగరంపై పడిందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటివరకు 20 మాస్టర్ ప్లాన్ రోడ్లే కాకుండా 7 ప్రీలెఫ్ట్ రోడ్లు, 5 స్లిప్‌వే రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్లను సుందరీకరణ చేసి ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేయగలిగానని సగర్వంగా చెప్పారు. భవిష్యత్‌లో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందించామన్నారు. తిరుపతికి భవిష్యత్‌లో ఐటీ ఇండస్ట్రీ తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నామని, అందుకోసం ఇప్పటికే పలు మిడ్ సైజ్ కంపెనీలతో చర్చించడం జరిగిందన్నారు.


సమావేశంలో పాల్గొన్న రెసిడెన్స్ అసోసియేషన్ నాయకులు, స్థానికులు

నేరరహిత తిరుపతిగా మార్చేస్తున్నాం..

అంతేకాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా మార్చడానికి ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4వేల సీసీ కెమెరాలతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. పారిశుద్ధ్యం విషయంలో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలన్నదే తన తపన అన్నారు. రానున్న ఎన్నికల్లో కులాలను చూసి కాకుండా, తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని అభినయ్‌రెడ్డి అభ్యర్థించారు. ఇంత చిన్నవయసులో గత 40 ఏళ్లలో ఎవరికీ సాధ్యం కాలేదని, ఎప్పుడూ ఇంత అభివృద్ధి చూడలేదని, తిరుపతిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లలో వెళ్తుంటే ఏదో పెద్ద నగరాల్లో వెళ్తున్న ఫీలింగ్ కలుగుతోందని అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ నాయకులు, గృహనిర్మాణదారులు సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిని అభివృద్ధి చేసిన మీరు చరిత్రలో నిలిచిపోతారు అభినయ్ అంటూ దుశ్శాలువలు కప్పి అభినందించారు. ఈ సమావేశంలో శ్వేత డైరెక్టర్ భూమన్, పార్టీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

భూమన కుటుంబానికి రుణపడి ఉంటాం


టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న నర్సులు

తిరుపతి మంగళం: నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా కాకుండా జీఓ నంబర్ 114 ప్రకారం నిబంధనలు సడలిస్తూ తమ సేవలను క్రమబద్ధీకరించేలా టీటీడీ పాలక మండలి సమావేశంలో తీర్మానించిన టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామని స్విమ్స్ నర్సులు సంతోషంగా చెప్పారు. తిరుపతి పద్మావతిపురంలోని భూమన నివాసం వద్ద టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని స్విమ్స్ ఔట్‌సోర్సింగ్, స్టాఫ్ నర్సులు దుశ్శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలతో తమ జీవితాల్లో వెలుగులు నింపారని స్విమ్స్ నర్సులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

16 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఆధ్వర్యంలోని అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 16 నుంచి 24 వరకు వైభవంగా జరగనున్నాయని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. మార్చి 15 సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 21వ తేదీ గురువారం రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరగనుంది. రూ.300 చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక అంగవస్త్రం, రవికె, లడ్డూ ప్రసాదాన్ని బహుమానంగా అందజేస్తారు. మార్చి 25వ తేదీ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో రోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నారీ రూరల్ మార్ట్ ప్రారంభం

రామచంద్రాపురం: ప్రజలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడానికే నారీ రూరల్ మార్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ సునీల్ కుమార్, ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం షణ్ముగం అన్నారు. బుధవారం మండలంలోని సీరామాపురంలో నారీ రూరల్ మార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు స్వస్తి పలికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో నారీ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి రజని, ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, ఏపీ మాస్ డైరెక్టర్ వినాయకరెడ్డి, ఏఓ స్రవంతి, నారీ స్వచ్ఛంద సంస్థ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జీవితం ఆదర్శనీయం


కవయిత్రి మొల్లమాంబకు నివాళులు అర్పిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష, బీసీ సంఘ నేతలు


కవయిత్రి మొల్ల చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి కల్చరల్: సంస్కృతంలోని రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం మహిళా లోకానికి ఆదర్శనీయమనిమేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. బీసీ సంఘ నేతల ఆధ్వర్యంలో బుధవారం మహతి కళాక్షేత్రం వద్ద ఉన్న కవయిత్రి మొల్లమాంబ 529వ జయంతి సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, బీసీ నేతలతో కలిసి మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు బీవీ, కేశవులు, సాహితీవేత్త సాకం నాగరాజు, అంజయ్య, లక్ష్మయ్య యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, జమున, సాకం ప్రభాకర్, గోపాల్, అశోక్‌సామ్రాట్ యాదవ్, రమణ, వెంకటరమణ, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, కార్యదర్శి రాజా, సుబ్రమణ్యంరెడ్డి, శ్యాంబోల హరినాథ్, సురేష్ స్వామి, రవి యాదవ్, గోపాల్ పాల్గొన్నారు.

మొల్ల రామాయణం ఎంతో ప్రసిద్ధి

తిరుపతి అర్బన్: కవయిత్రి మొల్ల రచించిన రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుధవారం కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కవయిత్రి మొల్ల రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందని వెల్లడించారు. రాష్ట్రప్రభుత్వం మొల్ల జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా జిల్లాస్థాయిలో చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో ఈ మేరకు జిల్లాస్థాయిలో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.


మొల్లమాంబకు నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్

మొల్లకు నివాళి

తిరుమల: తెలుగు కవిత్రి మొల్లమాంబకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఆ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తొలి తెలుగు కవయిత్రి అయిన ఆటుకూరి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించాలని గతేడాది రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇలాంటి తెలుగు కవులకు నివాళులు అర్పించడం గుర్తించుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. మొల్లమాంబ వాల్మీకి రచించిన సాంస్కృతిక రామాయణ గ్రంథాలను ఆధారంగా తీసుకుని సరళమైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా అవకలనం చేసి తెలుగు భాషల్లో మొల్ల రామాయణంలో రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు, డీఎస్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

టూరిస్ట్ పార్కింగ్ ద్వారా రూ.2.89 కోట్లు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు పంచాయతీకి టూరిస్ట్ బస్టాండ్ పార్కింగ్ వేలం పాట ద్వారా రూ.2.89 కోట్ల ఆదాయం సమకూరింది. బుధవారం 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన డీఎల్‌పీఓ రూపారాణి, ఈఓపీఆర్డీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వేలం పాట నిర్వహించారు. పాట ప్రారంభ ధరను రూ.2.80 కోట్లుగా నిర్ణయించారు. తిరుచానూరుకు చెందిన ధరణి అండ్ కో కంపెనీ ప్రతినిధి నాగిరెడ్డి రూ.2,89,06,000లకు వేలం పాట దక్కించుకున్నారు. గుత్తేదారుడు అదనంగా పన్నులు రూపంలో సుమారు రూ.52లక్షలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. పంచాయతీ నిర్ణయించిన మేరకే రుసుం వసూలు చేయాలని వెల్లడించారు. దుకాణాల వేలం పాటను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పంచాయతీ సెక్రటరీ శివశంకర్ రాజు తెలిపారు.

శ్రీవారి సేవలో గామి చిత్రబృందం


తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గామి సినిమా హీరో విశ్వక్‌సేన్, సినీ బృందం

తిరుమల: తిరుమల శ్రీవారిని గామి చిత్రబృందం సభ్యులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో చిత్ర హీరో, హీరోయిన్లు విశ్వక్ సేన్, చాందిని చౌదరి, దర్శకుడు విద్యాధర్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం చిత్ర కథానాయకి చాందిని చౌదరి మాట్లాడుతూ గామి సినిమాను ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు ధన్యవాదాలు అని అన్నారు.

కొత్త అనుభూతిని కలిగిస్తున్న గామి

తిరుపతి కల్చరల్: ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని కలిగిస్తూ ఆకట్టుకుంటున్న చిత్రం గామి అని హీరో విశ్వక్‌సేన్ తెలిపారు. సక్సెస్ మీట్‌లో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఈ చిత్రం యూనిట్ బుధవారం ఓ ప్రైవేట్ హోటల్లో మీడియాతో మాట్లాడారు. సరికొత్త రీతిలో ఎంతో రిస్క్ తీసుకుని ఈ సినిమాను రూపొందించడం జరిగిందన్నారు. గామి చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్టీఓ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు

తిరుపతి మంగళం: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రహదారి భద్రతా బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. తిరుపతి–కరకంబాడి మార్గం మంగళంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయం వద్ద బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ యూనియన్, ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మరీ ముఖ్యంగా నరేంద్ర మోదీ రెండో దఫా అధికారం చేపట్టినప్పటి నుంచి కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు శరవేగంగా అమలవుతున్నాయని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన నూతన రహదారి బిల్లును రద్దు చేయడంతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో, ట్యాక్సీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

స్పా సెంటర్లలో మెరుపు తనిఖీలు

తిరుపతి క్రైమ్: నగరంలోని ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు స్పా సెంటర్లపై బుధవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. స్పా ముసుగులో యువతులతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో ఈ దాడులను నిర్వహిస్తున్నట్లు ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అయితే తిరుపతిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగలేదన్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. సీ–7 సెలూన్ అండ్ స్పాపై అనుమానం రావడంతోనే దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులు ఇంకా కొనసాగుతాయని చెప్పారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం


మల్లంగుంటలో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కులం, మతం, జాతి, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు తెలియజేశారు. అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తానని, సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు **'మీ కోసం మీ మోహిత్'** అందుబాటులో ఉంటాడని స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. బ్రాహ్మణపట్టు, పాడిపేట, ముళ్లపూడి, తిరుచానూరు, పద్మావతీపురం, శ్రీనివాసపురం, సాయినగర్, ఓటేరు, కుంట్రపాకం, తణపల్లి, వేదాంతపురం, చిగురువాడ, కేసీపేట, దుర్గసముద్రం, అవిలాల పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజల నుంచి పార్టీ శ్రేణులు నుంచి తుడా చైర్మన్‌కు ఘన స్వాగతం లభించింది. పూలమాలలు, శాలువలతో సత్కారాలు, హారతులు పట్టి ఆత్మీయతను కనబరిచారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

వైభవంగా శ్రీనాగాలమ్మ ఆలయ పునఃప్రతిష్ట

చంద్రగిరి: స్థానిక జాతీయ రహదారి సమీపంలో వెలసిన శ్రీనాగాలమ్మ సమేత గణపతి, సుబ్రమణ్య స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఒంటి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున గణపతిపూజ, పంచగవ్య మూర్జనాలు, యంత్ర విగ్ర ఖర ప్రతిష్ట సమిత, కుంభజల సంప్రోక్షణ, మూల మంత్ర హోమాలను నిర్వహించారు. అదేవిధంగా మహా పూర్ణాహుతి, అగ్ని ప్రదక్షిణను నిర్వహించి, స్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాల ను పంపిణీ చేసిన అనంతరం ఉగ్రాణం గురుస్వామిరెడ్డి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమాన్ని వేడుకగా చేపట్టారు.

రుయాలో గ్రహణ మొర్రి సర్జరీలు ప్రారంభం

- 30 మంది పిల్లల ఎంపిక
- సర్జరీ చేసుకునే వారికి జగనన్న ఆసరా పథకం లబ్ధి


గ్రహణ మొర్రి సర్జరీల క్యాంపును ప్రారంభిస్తున్న రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు

తిరుపతి కల్చరల్: మిషన్ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో రుయా ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియా విభాగం వారి సహకారంతో బుధవారం నుంచి ఈనెల 17వ తేదీ వరకు తలపెట్టిన గ్రహణ మొర్రి సర్జరీలు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు చేపట్టే ఈ క్యాంపులో తెలంగాణ, బెంగళూరు, కృష్ణగిరి నుంచి ప్రసిద్ధి గాంచిన ప్రముఖ వైద్యుల సహకారంతో ఈ సర్జరీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపులో సర్జరీ చేసుకున్న వారికి జగనన్న ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అనంతరం తొలిరోజు స్క్రీనింగ్ టెస్ట్‌లో గ్రహణ మొర్రితో బాధపడుతున్న 30 మంది పిల్లలను సర్జరీ కోసం ఎంపిక చేశారు. అనంతరం ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రుయా ఆస్పత్రిలో ప్రతి బుధ, శనివారాలలో ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో గ్రహణ మొర్రి సర్జరీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రహణ మొర్రితో బాధపడే వారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాధా, అనస్థీషియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, నర్సింగ్ సూపరింటెండెంట్ అరుణమ్మ, వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు, ఎస్వీ వైద్య కళాశాల పీఆర్‌వో వీర కిరణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు ఆరోగ్య రక్ష కార్డులు

పాకాల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం ఆరోగ్య రక్ష కార్డులను మంజూరు చేసింది. బుధవారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ బాబ్జీ చేతుల మీదుగా పాఠశాలల హెచ్ఎంలకు ఈ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ఆరోగ్య సూత్రాలు తెలపాలని, స్నానం చేసి, ఉతికిన దుస్తులు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ హెల్త్ కార్డులను డాక్టర్లు, ఏఎన్ఎంల సహాయంతో పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలో, పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం


నిరంజన్

తిరుపతి క్రైమ్: తిరుపతిలోని బాల మందిరం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అదృశ్యమైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వెస్ట్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రేణిగుంట బుగ్గవీధికి చెందిన కే.మునినిరంజన్ (9) నాలుగో తరగతి చదువుతున్నాడు. అదే స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న సతీష్‌తో పాటు భాకరాపేటకు వెళ్లాడు. అయితే భాకరాపేట నుంచి ముని నిరంజన్‌ను బస్సు ఎక్కి పంపించినట్లు సతీష్ తెలిపాడు. అయితే బాలుడు తిరుపతికి రాలేదని, తల్లి స్వాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

16 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఆధ్వర్యంలోని అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 16 నుంచి 24 వరకు వైభవంగా జరగనున్నాయని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. మార్చి 15 సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 21వ తేదీ గురువారం రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరగనుంది. రూ.300 చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక అంగవస్త్రం, రవికె, లడ్డూ ప్రసాదాన్ని బహుమానంగా అందజేస్తారు. మార్చి 25వ తేదీ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో రోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం

చంద్రగిరి: మండల పరిధిలోని పనపాకం పంచాయతీ పేటలో వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ముందుగా స్వామివారికి అభిషేక సేవలను నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

వైభవంగా శ్రీనాగాలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ

చంద్రగిరి: స్థానిక జాతీయ రహదారి సమీపంలో వెలసిన శ్రీనాగాలమ్మ సమేత గణపతి, సుబ్రమణ్య స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఒంటి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున గణపతిపూజ, పంచగవ్య మూర్జనాలు, యంత్ర విగ్ర ఖర ప్రతిష్ఠ సమిత, కుంభజల సంప్రోక్షణ, మూల మంత్ర హోమాలను నిర్వహించారు. అదేవిధంగా మహా పూర్ణాహుతి, అగ్ని ప్రదక్షిణను నిర్వహించి, స్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేసిన అనంతరం ఉగ్రాణం గురుస్వామిరెడ్డి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమాన్ని వేడుకగా చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు హాజరై, శ్రీనాగాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

టూరిస్ట్ పార్కింగ్ ద్వారా రూ.2.89 కోట్లు


గుత్తేదారుడి వివరాలు ప్రకటిస్తున్న అధికారులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు పంచాయతీకి టూరిస్ట్ బస్టాండ్ పార్కింగ్ వేలం పాట ద్వారా రూ.2.89 కోట్ల ఆదాయం సమకూరింది. బుధవారం 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన డీఎల్‌పీఓ రూపారాణి, ఈఓపీఆర్డీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వేలం పాట నిర్వహించారు. పాట ప్రారంభ ధరను రూ.2.80 కోట్లుగా నిర్ణయించారు. తిరుచానూరుకు చెందిన ధరణి అండ్ కో కంపెనీ ప్రతినిధి నాగిరెడ్డి రూ.2,89,06,000లకు వేలం పాట దక్కించుకున్నారు. గుత్తేదారుడు అదనంగా పన్నులు రూపంలో సుమారు రూ.52లక్షలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. పంచాయతీ నిర్ణయించిన మేరకే రుసుం వసూలు చేయాలని వెల్లడించారు. దుకాణాల వేలం పాటను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పంచాయతీ సెక్రటరీ శివశంకర్ రాజు తెలిపారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

- నిరంతరం ప్రజాసేవకు సంకల్పిస్తా: తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- తిరుపతి రూరల్ మండలంలో అట్టహాసంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం


మల్లంగుంటలో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కులం, మతం, జాతి, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు తెలియజేశారు. అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తానని, సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు 'మీ కోసం మీ మోహిత్' అందుబాటులో ఉంటాడని స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. బ్రాహ్మణపట్టు, పాడిపేట, ముళ్లపూడి, తిరుచానూరు, పద్మావతీపురం, శ్రీనివాసపురం, సాయినగర్, ఓటేరు, కుంట్రపాకం, తనపల్లి, వేదాంతపురం, చిగురువాడ, కేసీపేట, దుర్గసముద్రం, అవిలాల పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజల నుంచి పార్టీ శ్రేణులు నుంచి తుడా చైర్మన్‌కు ఘన స్వాగతం లభించింది. పూలమాలలు, శాలువలతో సత్కారాలు, హారతులు పట్టి ఆత్మీయతను కనబరిచారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పద్మావతీపురంలో రూ.26 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ముళ్లపూడిలో రూ.30 లక్షల సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఏ ప్రభుత్వంలో జరగనంత అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఇప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మీ కోసం.. మీ బిడ్డగా.. మీ మోహిత్ రెడ్డి నిరంతరంగా పరితపిస్తాడని వెల్లడించారు.

మహిళా సాధికారతకు చేయూత

తనపల్లి: మహిళా సాధికారతకు, స్వయం సమృద్ధిని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పరివర్తన కార్యక్రమం వైఎస్సార్ చేయూత అని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం తనపల్లిలో వైఎస్సార్ చేయూత 4వ విడత రూ.10.59 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండల పరిధిలో 5,648 మంది మహిళలకు రూ.10.59 కోట్లు వైఎస్సార్ చేయూత నిధులు విడుదలయ్యాయని తెలిపారు. వైఎస్సార్ చేయూత వంటి పథకాలు అందిస్తోందన్నారు. ఈ పథకం మహిళల జీవితాలను మెరుగు పరిచేందుకు అంకితం చేసినట్లు వివరించారు. 2020 ఆగస్టు 12న ప్రారంభించిన వైఎస్సార్ చేయూత పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల వయసు కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు అర్హత మేరకు ఏడాదికి రూ.18,750 చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. ఇలా నాలుగు విడతల్లో రూ.75 వేల ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం జగన్ మాటిచ్చారన్నారు. ఆ దిశగా నేడు నాలుగు విడతల చేయూతను అందించి మాట నిలుపుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, పంచాయతీ సర్పంచ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించనవి ఇవీ..

- బ్రాహ్మణపట్టు పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.15 లక్షలు బీటీ రోడ్డు, రూ.22 లక్షలు, రూ.35 లక్షలు సీసీ రోడ్డుతో పాటు రూ.7 లక్షలతో ఏర్పాటు చేసిన మెటల్ రోడ్డులను ప్రారంభించారు.
- పాడిపేట పంచాయతీలో రూ.6.58 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో రూ.21.50 లక్షలతో నిర్మించిన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.
- ముళ్లపూడి పంచాయతీలో రూ.4.91 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.21 లక్షల సీసీ రోడ్డు, రూ.21.50 లక్షలతో నిర్మించిన సమావేశ మందిరం ప్రారంభించారు.
- తిరుచానూరు పంచాయతీలో రూ.8.55 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, సంప్‌లు, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, తుడా పార్కులు ఉన్నాయి.
- శ్రీనివాసపురం పంచాయతీలో రూ.3.37 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.40 లక్షలతో తీర్చిదిద్దిన పార్కును, రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లు, రూ.7.01 లక్షలతో యోగా ధ్యాన మందిరాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు.
- పద్మావతీపురం పంచాయతీలో రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రచ్చబండ, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.



వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, సభకు హాజరైన మహిళలు


కుంట్రపాకంలో ..

అభివృద్ధి చేశాం..మరోసారి ఆదరించండి


చెవిరెడ్డి లక్ష్మీతో కలిసి నడుస్తున్న మహిళలు

- అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో చెవిరెడ్డి లక్ష్మి
- వైఎస్సార్‌సీపీని గెలిపించండి

పాకాల: ప్రజలు ఇచ్చిన అవకాశంతో చంద్రగిరి నియోజకవర్గంలోని పంచాయతీలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామని, వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని మరింత అభివృద్ధి చేస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పలు పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే సతీమణికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించగా, మహిళలు మంగళ హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాదంకి పంచాయతీలో రూ.1.77 కోట్లు, ఇరంగారిపల్లి పంచాయతీ రూ.4.38 కోట్లు, పంటపల్లి పంచాయతీలో రూ.3.53 కోట్లు, లింగనపల్లి పంచాయతీలో రూ.1.43 కోట్లు, కె.వడ్డేపల్లి పంచాయతీలో రూ.2.32 కోట్లు, ఆదినపల్లి పంచాయతీలో రూ.1.54 కోట్లు, పెద్దబైనపల్లి పంచాయతీలో రూ.1.74 కోట్లు, సామిరెడ్డిపల్లి పంచాయతీలో రూ.1.10 కోట్లతో మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్లు, సీసీ రోడ్లు, బోర్లు, రచ్చబండలు, యోగా ధ్యాన మందిరాలు, మెటల్ రోడ్లు నిర్మించారని తెలిపారు.

మరోసారి మరింత అభివృద్ధి చేస్తాం

మండలంలోని అన్ని పంచాయతీల్లో రూ.కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత మన ప్రభుత్వానిదేనని చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. గతంలో ఎక్కడా జరగని అభివృద్ధి పనులు ఎమ్మెల్యే, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో జరిగాయని గుర్తు చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా జరిగిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఓటమి భయంతో ప్రతిపక్ష నాయకులు విషం చిమ్ముతున్నారని, అబద్ధాలతో దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోకుండా అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, సర్పంచులు వసంత, సుబ్రమణ్యం, అమరావతి, కళావతి, ఎంపీటీసీలు శ్యామలా, కస్తూరి, గౌతమి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, నాయకులు బాలశంకర్, శ్రీరాములరెడ్డి, భక్తభూపాల చౌదరి, లోకనాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌నాయుడు, హరికృష్ణారెడ్డి, బాబురెడ్డి, నడిపన్న, ఉదయ్, ఎంపీడీఓ నాగేంద్రబాబు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్‌ప్రసాద్, ఈఓఆర్డీ మాలతి, ఏఈలు రెడ్డి సురేష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరిచిన సైన్స్ ఎక్స్‌పో


వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈఓ లలిత కుమారి

చంద్రగిరి: స్థానిక ఆర్‌ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో-2024 వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం ఎంఈఓ లలిత కుమారి ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు సైన్స్ (వైజ్ఞానిక శాస్త్రం) పైన ఉన్న ఆసక్తికి తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి వారి నైపుణ్యంతో నమూనాలను ప్రదర్శించారు. ఇందులో చంద్రయాన్-3 ప్రాజెక్టు, ఇరిగేషన్ సిస్టమ్, సేవ్ ఎర్త్ ప్రాజెక్టు, ఎల్‌పీజీ ప్రొడ్యూసింగ్ సిస్టమ్, గ్రీన్ హౌస్ ఆటోమేషన్, వైడ్ పవర్ జనరేషన్ లాంటి భవిష్యత్తులో ఉపయోగకరమైన అనేక సాంకేతిక నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీటిని ఎంఈఓతో పాటు పిల్లల తల్లిదండ్రులు తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా.బి.హితేంద్రనాథ్ రెడ్డి, ప్రిన్సిపల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్పా సెంటర్లలో మెరుపు తనిఖీలు

తిరుపతి క్రైమ్: నగరంలోని ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు స్పా సెంటర్లపై బుధవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. స్పా ముసుగులో యువతులతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో ఈ దాడులను నిర్వహిస్తున్నట్లు ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అయితే తిరుపతిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగలేదన్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. సీ-7 సెలూన్ అండ్ స్పాపై అనుమానం రావడంతోనే దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులు ఇంకా కొనసాగుతాయని చెప్పారు.

నారీ రూరల్ మార్ట్ ప్రారంభం


మార్ట్‌ను ప్రారంభిస్తున్న సునీల్ కుమార్, ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం షణ్ముగం

రామచంద్రాపురం: ప్రజలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడానికే నారీ రూరల్ మార్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ సునీల్ కుమార్, ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం షణ్ముగం అన్నారు. బుధవారం మండలంలోని సీరామాపురంలో నారీ రూరల్ మార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు స్వస్తి పలికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో నారీ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి రజని, ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, ఏపీ మాస్ డైరెక్టర్ వినాయకరెడ్డి, ఏఓ స్రవంతి, నారీ స్వచ్ఛంద సంస్థ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● చేయూత చెక్కుల పంపిణీ


ఎర్రావారిపాలెం మండలం చెరుకువారిపల్లి పంచాయతీలో వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చిత్రంలో ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, నాయకులు నాగార్జున రెడ్డి, తదితరులు. - భాకరాపేట

అభివృద్ధి పనుల ప్రారంభం


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని సీరామాపురం, కుప్పంబాదూరు, మిట్టకండ్రిగ, చిట్టత్తూరు కాలేపల్లి, నెత్తకుప్పం సచివాలయ పరిధిలో ప్రభుత్వ, తుడా ఉమ్మడి నిధులతో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ నల్లందుల సుధాకర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధ్యానేష్‌రెడ్డి మాట్లాడుతూ కుప్పంబాదూరు, మిట్టకండ్రిగ, కాలేపల్లి, నెత్తకుప్పం, సీరామాపురం సచివాలయ పరిధిలో జరిగిన 89 పనులకు గానూ రూ.10.55 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. సమావేశ మందిరాలు, గ్రంథాలయాలు, శ్మశాన వాటిక అభివృద్ధి, రచ్చబండలు, సిమెంట్ బల్లలు, యోగా మందిరాలు, ఆర్వో ప్లాంట్లు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వంటి అనేక రకాల పనులను చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రగిరిలో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, సర్పంచి మురగయ్య, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చిట్టిబాబు నాయుడు, వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణవేణమ్మ, మంజుల, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

- చంద్రగిరి అభివృద్ధే చెవిరెడ్డి కుటుంబ లక్ష్యం
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: ప్రతి పల్లెలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, చంద్రగిరి అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కట్టుబడి శాయశక్తులా చేసి అభివృద్ధి చేస్తున్నారని యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శానంబట్ల, పిచ్చినాయుడుపల్లి, రాయలపురం, గంగుడుపల్లి, దోర్నగంబాల, చంద్రగిరి, రెడ్డివారిపల్లి, తొండవాడ గ్రామ పంచాయతీల్లో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డితో కలసి ఆయన సీసీ రోడ్లు, రైతు భరోసా కేంద్రాలు, తారురోడ్లు, గ్రావెల్ రోడ్లు, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు రూ.900 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వం, తుడా నిధులతో వందలాది సీసీ రోడ్లు నిర్మించామని, సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్‌క్లినిక్‌లు, ధ్యాన మందిరాలు, సమావేశ మందిరాలు నిర్మించి పంచాయతీల రూపురేఖలు మార్చామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకంతో స్కూళ్లలో అత్యంత సుందరమైన భవనాలను నిర్మించామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించి, మరోసారి చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.